వార్త

జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు.
ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవాల్సిందే.
-హాబ్స్

భద్రతా మండలికి 'సంస్కరణల' సెగ!

ఐక్యరాజ్య సమితిభద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని ముందు నుంచి గొంతెత్తి నినదిస్తున్న భారత్‌కు సమితిలో సభ్యదేశాల మద్దతుక్రమేపీ పెరుగుతోంది. వీటో అధికారాల మాటున అధ్యక్షస్థానానికి వస్తున్న దేశాలు ఉగ్రవాదం సంబంధిత అంశాల్లో కూడా తిరస్కరించే ప్రతిపాదనలపై అంతర్జాతీయంగా ముప్పు ఎదురవుతుందన్న వాదనను భారత్ అంతర్జాతీయ వేదికపై గట్టిగా వినిపిస్తోంది. తాజాగా జరిగిన సమితి సర్వప్రతినిధుల సభలో కూడా ఇదేఅంశాన్ని లేవనెత్తింది. అంతర్జాతీయ ఉగ్రవాదిగాసమితి నిషేధిత జాబితాలో చేర్చేందుకు ముందునుంచి భారత్, బ్రిటన్, అమెరికా దేశాలుచేస్తున్న ప్రయత్నాలను ఒకవైపు చైనాతోపాటు మరోవైపు రష్యా కూడా తన వీటో అధికారాలతో పక్కకు పెడుతున్నాయి. దీనివల్ల ఆదేశాలనుంచే భారత్‌కు ఎక్కువ ఉగ్రవాదం ముప్పు ఎదురవుతున్నట్లు ముందునుంచి సమితిలో తన వాణిని వినిపిస్తూ వస్తున్న భారత్‌కు ఈసారి కూడా సంస్కరణలపై మనకు బ్రెజిల్, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలమద్దతు కూడా లభించింది. సమితి భద్రతా మండలిలో మొత్తం 15మందివరకూ సభ్యులున్నారు. వారిలో శాశ్వత సభ్యులుగా చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా దేశాలుంటే మరో పదివరకూ తాత్కాలిక సభ్యదేశాలు రెండేళ్ల కాలపరిమితికి ఎన్నికవుతూ వస్తున్నాయి. అల్బేనియా, బ్రెజిల్, గాబన్, ఘనా, భారత్, ఐర్లాండ్, కెన్యా, మెక్సికో, నార్వే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు తాత్కాలిక సభ్యదేశాలుగా భద్రతా మండలిలో ఉన్నాయి. సమితిలో సభ్యదేశాలసంఖ్య 195 వరకూ ఉంటే వాటిలో సుమారు 50కిపైగా ఉన్న సభ్యదేశాలు ఎప్పుడూ కూడా భద్రతామండలిలో సభ్యత్వం పొందిన దాఖలాలులేవు. సమితిభద్రతా మండలిలో సంస్కరణలు రావాలని, ఏకొద్దిదేశాలకో భద్రతామండలి పరిమితం కాకూడదని, అంతర్జాతీయంగా శాంతిభద్రతలు, శాంతి సామరస్యవాతావరణం పెంపొందించేందుకు భద్రతా మండలిలో సభ్యదేశాల సంఖ్యపెరగాల్సిన అవసరం ఉందని భారత్ చెపుతూ వస్తోంది. భారత్‌తోపాటే ఈ సారి జపాన్, బ్రెజిల్, ఫ్రాన్స్‌దేశాలు కూడా మద్దతివ్వడం భారత్‌కు మరింత బలాన్ని చేకూర్చింది. పుల్వామా ఉగ్రదాడినుంచి కూడా భద్రతా మండలిలో భారత్‌చేసే ప్రతిపాదనలకు ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా వంటి దేశాలు బలపరుస్తున్నా చైనా మాత్రం మోకాలడ్డుతోంది. తనకున్న వీటో అధికారాలతో వీగిపోయేలా చేస్తోంది. ప్రత్యేకించి పాకిస్థాన్ విషయంలో చైనా పదేపదే ఈ వైఖరిని అవలంభించడం భారత్‌కు సుతరామూ ఇష్టంలేదు. పైగా ఇతర అగ్రరాజ్యాలుకూడా చైనా వైఖరిని దుయ్యబడుతూనే ఉన్నాయి. దీనికితోడు సమితి సర్వప్రతినిధుల సభకు వచ్చిన విదేశాంగ మంత్రులు కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. బ్రిక్స్‌దేశాల సమావేశం తర్వాత జి4దేశాల సమావేశం కూడా జరిగింది. జర్మనీ, బ్రెజిల్, జపాన్, భారత్ దేశాలు ఇపుడు జి4 దేశాలకూటమిగా ఆవిర్భవించాయి. మండలిలో శాశ్వత సభ్యదేశాలుగా చేరేందుకు చేసే కృషితోపాటు భద్రతామండలిలో సంస్కరణలపై సంయుక్త కార్యాచరణను విధిగా ఆచరించాలని ఈదేశాలు తీర్మానించాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మండలిలో శాశ్వత సభ్యదేశాలు, తాత్కాలిక సభ్యదేశాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని సమితి సర్వప్రతినిధుల సభలో నొక్కి వక్కాణించారు. ఆతర్వాత జి4 కూటమి దేశాల ప్రతి నిధులుసైతం ఇదేప్రస్తావన తీసుకువచ్చారు. అంతర్ ప్రభుత్వాల సంప్రదింపులు విరివిగా సాగాలని చెపుతూ సంస్కరణలు పారదర్శకంగా అర్థవంతమైన ప్రణాళికతో ముందుకుసాగాలని తీర్మానించడం విశేషం. ఇ భద్రతా మండలిలో చైనా, రష్యాలు అధ్యక్షస్థానంలో ఉన్న సమయంలో వినియోగిస్తున్న వీటో అధికారాలపైనే ప్రపంచదేశాలు గుర్రుగా ఉన్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రపరంగా కూడా భద్రతా మండలిలో రష్యా అధ్యక్షస్థానంలో తనకున్న 'వీటో'ను ప్రయోగించింది. అలాగే నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో చేర్చే ప్రతిపాదనలకు పాకిస్థాన్‌కు వెన్నుదన్నుగా నిలిచిన చైనా అధ్యక్షస్థానంలో 'వీటో'అస్త్రాన్ని ప్రయోగించి అడ్డుకుంది. ఒక్క పుల్వామా దాడులపరంగానే కాకుండా మసూద్ అజర్ వంటి ఉగ్రవాదులను నిషేధిత జాబితాలో సైతం చేర్చడాన్ని అడ్డుకుంది. పాకిస్థాన్‌ను ఆద్యంతం తన ఆప్త మిత్రుడు అన్నట్లుగా వ్యవహరిస్తూ ప్రతి అంశంపైనా అండదండలందిస్తూ అసంబద్ధ వైఖరిని అవలంభిస్తోందని భారత్ ఘోషించినా చైనా తన వైఖరిని మాత్రంమార్చుకోలేదు. చొరబాట్లవిషయంలో పాకిస్థాన్‌కు తీసిపోనిచందంగా వ్యవహరించే చైనాభద్రతా మండలిలో కూడా తనపెత్తనం కొనసాగించాలని తహతహలాడుతోంది. అత్యవసరమైన ప్రపంచ భద్రతకు ముప్పువాటిల్లే అంశాలపైకూడా 'వీటో' ప్రయోగం అంతర్జాతీయ సమాజ శ్రేయస్సుకు ఎంత మాత్రం సరికాదని అగ్రరాజ్యాలనుంచి సభ్యదేశాలు కూడా ఘోషిస్తున్నా ఈ వీటోప్రయోగం ఎక్కడా ఆగడం లేదు. ఇపుడు అంతర్జాతీయంగా కూడా ఉక్రెయిన్‌పై రష్యా గడచిన ఏడునెలలుగా కొనసాగిస్తున్న దండయాత్రపైనే చర్చ జరుగుతోంది. లక్షకోట్లడాలర్లకుపైగా నష్టం వాటిల్లిందని ఉక్రెయిన్ కూడా ప్రకటించిన నేపథ్యంలో మరింతగాసైనిక సమీకరణకు రష్యాకసరత్తులు చేయడం సర్వత్రా విమర్శలకు దారితీసింది. ఈ దేశాలను కట్టడిచేసేందుకే మండలిలో సభ్యదేశాలు పెరగాలని, సమితిలో సంస్కరణలురావాలన్న భారత్‌వాణికి ప్రపంచ దేశాల మద్దతు తోడవటం కూడా 'వీటో'పై పెరుగుతున్న అసమ్మతి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికైనా ఈ రెండుదేశాలు తమపట్ల పెరుగుతున్న అసమ్మతిని పసిగట్టి వ్యవహరించకపోతే మండలిపై సమితిసభ్యదేశాల్లో నిరసన మరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

వివేకానంద

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

ఎమర్సన్

ప్రజావాక్కు

'అణు'గానం పెనుభూతం

అణుయుద్ధం అంటూ వస్తే విజేతలెవరూ ఉండరు. ప్రపంచమంతా క్షతగాత్రమవుతుంది. అణ్వాయుధాలు దండిగా కలిగిన ఐదు దేశాల్లో ఒకటైన రష్యా నేడుతమ స్వీయ రక్షణ కోసం ఏ ఆయుధాలు వాడడానికైనా వెనుకాడబోమంటూ ప్రకటించడం ఆందోళనకరం. ఉక్రెయిన్‌పై ఏడునెలలుగా కొనసాగిస్తున్న దాడి కొలిక్కి రాక, నష్టాలు అధికమై రష్యా తీరని నిరాశలో ఉంది. తేలిగ్గా ముగుస్తుందనుకున్నది నెత్తిన భారమై మిగిలింది. దారిలోకి తీసుకురాగలనుకున్న చిన్న దేశం, నాటో కూటమి మద్దతుతో తన దారేమిటో మర్చిపోయేలా చేస్తుంది. ఈ దాడి తనకు ఊహించనిరీతిలో నష్టపర్చడమే కాకుండా మరికొన్ని దేశాల చేరికతో ప్రతికూలకూటమి బలోపేతం కావడానికి దోహదపడుతుంది. ఈవిషయమే రష్యానిమరింత రెచ్చగొడుతుంది. తీవ్ర నిర్ణయాలవైపు ఆలోచించేలా చేస్తోంది. అందులో భాగంగానే మూడు లక్షలమంది రిజర్వు సైనిక దళాల్ని సమాయత్తం చేయడంతోబాటు ప్రత్యక్ష హెచ్చ రికలు జారీచేస్తోంది. ఇది రెండు, మూడు దేశాలకేకాదు ప్రపంచదేశాలన్నింటికీ ముప్పే.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

మౌలిక సదుపాయాలు కీలకం!

రవాణా, నీరు, విద్యుత్ లేకుండా పెట్టుబడులు రావు. రాష్ట్రం అభివృద్ధి చెందదు అని కేంద్ర మంత్రి గడ్కరీ చెప్పిన మాట అక్షర సత్యం. మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఆ దిశగా ఎటువంటి ప్రగతి లేదు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి పూర్తిస్థాయిలో జరగడం లేదు. విద్యుత్ ఛార్జీల భారం పెరిగి పరిశ్రమలు మూతపడే దుస్థితి నెలకొంది. రోడ్ల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది! విమాన సేవలు నానాటికీ తగ్గిపోతున్నాయి. జలాశయాల నిర్వహణ గాలికి వదిలేశారు. అసలు రాజధానే లేని రాష్ట్రంలో ఏ పారిశ్రామికవేత్త అయినా పెట్టుబడి పెడతాడా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

వీధి దీపాలకూ కోర్టును ఆశ్రయించాలా?

రాష్ట్ర హైకోర్టుకు విజయవాడ, గుంటూరు, మంగళగిరిల నుంచి చేరుకోవడానికి వచ్చే మార్గాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని రాష్ట్రహైకోర్టుఆదేశించింది. వాస్తవానికి రాష్ట్రంలో నగరాలు, పట్టణాలు, పల్లెల్లో చాలావరకు వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిపడితే రోడ్లపై నరసంచారం ఉండటం లేదంటే అతిశయోక్తికాదు. రోడ్లపై మందుబాబుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. వాస్తవ పరిస్థితి ఇలా వుంటే పాలకులు మూడు రాజధానులు అంటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

రైతులకు ఉరితాళ్లే!

వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగిస్తే నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అయితే ఇప్పటి వరకు అందుతున్న విద్యుత్ నాసిరకమా? మీటర్లకు, సరఫరా అయ్యే విద్యుత్‌కు ఏమి సంబంధం? పక్కన తెలంగాణా రాష్ట్రంలో లేని కొత్త విధానం మన కెందుకు? ఈవిధానంపై కేంద్రమే వెనక్కి తగ్గితే ఇక్కడ అమలు చేయాలనుకోవడం అవివేకం, రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదు. భవిష్యత్తులో ప్రభుత్వం వద్ద డబ్బులేక రైతుల ఖాతాల్లో జమ చేయని పరిస్థితి వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

విఆర్‌ఏలను ఆదుకోవాలి

గత రెండు నెలలుగాతమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విఆర్‌ఏలు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం. విఆర్‌ఏల ప్రధాన డిమాండ్ అయిన పే స్కేలు అనేది గతంలో సిఎం ఇచ్చిన హామియే తప్ప వారి గొంతెమ్మ కోరికేం కాదు. రెండేళ్ల క్రితం విఆర్వో వ్యవస్థ రద్దు కావడం, తాజాగావిఆర్‌ఏలు సమ్మెచేయడం కారణంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తిగాఅస్తవ్యస్తమైపోయింది. విఆర్‌ఏల న్యాయబద్ధమైన సమ్మెకు ఇప్పటికే అన్ని రాజకీయ పక్షాలతోపాటు ప్రజలు కూడా మద్దతుగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో వారిసమ్మె మరింత ఉధృతం కాకముందే వారిన్యాయమైన డిమాండ్లని పరిష్కరించి, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

జీవితం ముఖ్యం

నేడు విద్యార్థులు పరీక్షలు సరిగ్గారాయలేదనో ఉత్తీర్ణత సాధించలేమేమో అనే ఆందోళనతో, మరికొందరు పరీక్షలలో ఫెయిల్ అయ్యామనిఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం ముగిసిపోయినట్టు కాదు అని విద్యార్థులు తెలుసుకోవాలి. మరలప్రయత్నించి విజయానందుకోవాలి. ఓటమి విజయానికి పునాది అని ధైర్యంగా ముందడుగు వేయాలి. అనుకున్న లక్ష్యాలను సాధించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల పైనఒత్తిడి పెంచకుండా, వారితో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారిలోని భయాందోళనలను పోగొట్టి వారికి అండగా ఉండాలి. అవసరమైతే నిపుణులచేత అవగాహన కల్పించి వారు మానసికంగా దృఢంగా తయారయ్యేలా చూడాలి. పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకురావాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదు!

దేశంలో ప్రజల ఆరోగ్యం మీద వ్యాపారం విపరీతంగా మారిపోతుంది. 2022సంవత్సరానికి 372 మిలియన్ అమెరికన్ డాలర్లు అనగా 29లక్షలకోట్ల రూపాయల వ్యాపారం జరగనుందని అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి. దీనిని బట్టి వైద్యం ఎంత ఖరీదు అయిందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ప్రజారోగ్యవ్యవస్థ పటిష్టంగా లేదు. విద్యవైద్యం ప్రైవేట్‌రంగం చేతిలోకి పోయాక సాధారణ ప్రజలకు అవి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. మొత్తం 184 దేశాల్లో ప్రజారోగ్య సంరక్షణ విషయంలో భారత్ 147వస్థానంలో ఉంది. ఉచిత వైద్యం, విద్య అందించినప్పుడు మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితం అవుతుంది. అప్పుడే దేశ అభివృద్ధి సాధ్యపడుతుంది.

తండ సదానందం

గోరంత నిర్లక్ష్యం కొండంత సమస్యకు దారి తీస్తుంది అంటారు పెద్దలు. ఆ ఏమి కాదులే అని సర్దిపెట్టుకోవటంలోనే పెద్ద ప్రమాదం తలెత్తుతుంది. అదే పరిస్థితి ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ క్యాంపులో ఆపరేషన్ వికటించి 30 సంవత్సరాలోపు ఐదుగురు యువతులనిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. గత ఆగస్టు నెల 25వ తేదీన 34 మందికి ఇబ్రహీం పట్నంలోని ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించారు. ఈ కుటుంబ నియంత్రణ శిబిరంలో కొద్దిపాటి నిర్లక్ష్యం పేదల ప్రాణాలను హరించివేసింది. తినడానికి తిండి లేని పరిస్థితిలో, కనీస అవసరాలు తీర్చుకునే స్థాయి కూడా లేని, వైద్య సదుపాయాలు కొనుక్కోలేని అమాయక పేద యువతులు ప్రభుత్వ ఆస్పత్రిని నమ్ముకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని, చేయించుకుంటే కొంత ఇన్సెంటివ్ అందుతుందని ఆశతో వచ్చి ప్రాణాలర్పించారు. పేదల ప్రాణాల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వారి పసిబిడ్డలకు తల్లులను లేకుండా చేసింది. పాలు కూడా మరవని పసిపిల్లల ఆర్తనాదాలు మిన్నంటాయి. పేదల ప్రాణాల పట్ల అంత చులకనా? శస్త్రచికిత్స జరిగే ముందు ప్రతి పరికరం, ఆపరేషన్ థియేటర్‌లోవాడే ప్రతి వస్తువును, సర్జరీ డ్రెస్, బెడ్‌షీట్‌సైతం ప్రతిదీ స్టెరిలైజ్ చేసి వాడాలి. ఇది ప్రాథమిక అంశం. ఇట్టి విషయాన్ని ఆ చికిత్సలో పాల్గొనే సిబ్బంది సిస్టర్ నుంచి డాక్టర్ వరకు ప్రతివారు సమీక్షించుకోవాలి. ప్రత్యేక పరిస్థితుల్లో క్యాంప్ నిర్వహణ చేస్తున్నప్పుడు పరికరాలను స్టెరిలైజ్ చేయకపోవడం ఏమిటి? ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వైరస్‌లు, బ్యాక్టీరియాలతోపాటు కరోనా, వోమిక్రాన్, మంకీపాక్స్, లాంటి మహమ్మారిలు విజృంభిస్తున్న వేళ, సర్జరీకి వాడే పరికరాలను ముందు జాగ్రత్త చర్యగా స్టెరిలైజ్ చేయాల్సిన తరుణంలో అంతులేని నిర్లక్ష్యం వహించడం హాస్పిటల్ సిబ్బంది మెడికల్ ఎథిక్స్‌కు విరుద్ధం కూడా. ఇప్పటికీ అప్రమత్తమైన మిగతా వారిని ఇతర హాస్పిటల్లో మెరుగైన వైద్యం కోసం చేర్పించడం వల్ల వారి ప్రాణాలు నిలకడగా ఉన్నాయి. ఈ సంఘటన సంభవించి ఐదుగురి యువతుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిన తర్వాత వైద్యశాఖ అప్రమత్తమై హుటాహుటిన హాస్పిటల్‌ను సందర్శించి, ఆ సంఘటనపై దర్యాప్తు చేయడానికి కమిటీ వేసినట్టు ప్రకటనలు ఇవ్వడం, కమిటీ రిపోర్టు తెప్పించుకోవడం చకచకజరిగిపోయాయి. ప్రతిపక్షాలకు చేతినిండా పని దొరకడం, స్వపక్షాలు ముఖం చాటేయడం, దానికి సంబంధించిన వారు ఎవరో ఒకరు విచ్చేసి జరిగిన సంఘటన బాధాకరం. మరోసారి జరగనీయకుండా చూడటం మా బాధ్యత అని ఎంతో కొంత దాతృత్వాన్ని చాటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకోవడం ప్రతి విషాద ఘటన వెనుక ఉన్న ఇతివృత్తం. ఇలా పైపై చర్యలు తీసుకున్నంత మాత్రాన, ఎక్స్‌గ్రేషియా చెల్లించినంత మాత్రాన పోయిన ప్రాణాలు తిరిగి రావు. సంఘటనలు జరగకుండా, జరుగక ముందే శాఖాపరంగా తగిన బాధ్యతలు, రక్షణ చర్యలుచేపట్టాలి. దర్యాప్తులు నిజాయితీగా జరపాలి. నిజానికి ఏ వ్యక్తికైనా వ్యాధి సంక్రమించినప్పుడు హాస్పిటల్‌కి వెళ్లడం సహజం. డబ్బున్న వారైతే ప్రైవేట్ హాస్పిటల్‌కు, బాగా ధనవంతులయితే కార్పొరేట్ హాస్పిటల్‌కు, పేదలు సర్కార్ హాస్పిటల్ మెట్లు ఎక్కడంపరిపాటి. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే సామాన్య జనాల పట్ల సరైన ఆదరణ చూపాలి. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతిఒక్కరూ, సామాన్య ప్రజల పట్ల సామాజిక స్పృహతో వ్యవహరించాలి. వారి వల్లనే ఉద్యోగాలు మనుగడలో

ఉంటాయని, వారు చెల్లించేటువంటి పన్నుల ద్వరానే వేతనాలు అందుతున్నాయి అనే విషయాన్ని మర్చిపోరాదు. ఈ దేశంలో విచిత్రం ఏమిటో ముందు జాగ్రత్త చర్యలకు బదులు, సంఘటనల తీరుతెన్నుల తర్వాత ప్రభుత్వాలు పౌర సమాజం స్పందిస్తుంది. ఎక్స్‌గ్రేషియా రూపేణా ఖర్చుచేయడం జరుగుతుంది. దానికి బదులుగా సరిపడా నిధులుకేటాయించకపోవడం విడ్డూరం. శస్త్రచికిత్సలు చేయించుకున్న వారందరికీ సెప్టీలో కోకస్ బ్యాక్టీరియా సోకినట్లు గుర్తించారు. ఈ లెక్కన సర్జరీలకు ముందే సర్జరీ జరిగే ఆపరేషన్ థియేటర్, శస్త్ర చికిత్స పరికరాల అన్నింటిని ఇథలీన్ ఆక్సైడ్తో సరిగ్గా స్టెరిలైజేషన్ జరపలేదనే తెలుస్తుంది. నిబంధనల ప్రకారం శస్త్రచికిత్స జరిగేప్రాంతం, ఆపరేషన్ థియేటర్ను ముందుగానే ఫార్మలిన్ కెమికల్‌తో ఫ్యుమిగేషన్ చేయాలి. సర్జరీకి ముందే లాప్రోస్కోపిక్ పరికరాల అన్నింటిని ఇథలిన్ ఆక్సైడ్‌తో శుభ్రంచేసి స్టెరిలైజేషన్ చేయాలి. ఇవన్నీ సక్రమంగా జరిగిన పరిస్థితులు లేవు. ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఇలా ఉండగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాలుని చికిత్సకోసం ప్రభుత్వఆస్పత్రికి తీసుకెళ్తే డాక్టర్లు లేకపోవడంతో ఎవరు పట్టించుకోక ఆస్పత్రిబయటనే విగతజీవిగా మారాడు. అసొంలో ఒక గర్భిణీ స్త్రీ నొప్పులతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే, అక్కడి గైనకాలజీ డాక్టర్ సరిగ్గా పరీక్షించకుండానే ఆపరేషన్ చేసి పిండం అభివృద్ధి చెందలేదని మళ్లీలోపల పెట్టి కుట్లువేయడం జరిగింది. ఇలా దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఏదోఒకచోట ప్రజారోగ్యంపై నిర్లక్ష్యపు నీడలు అలుముకుంటూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేశాయి. కొన్ని రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులు, అపరిశుభ్రత పరిసరాలు దోమల వృద్ధి, కలుషితమైన నీరు మొదలైన వాటివల్ల పసిపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతిఇంట్లో ఒంటినొప్పులు. వైరల్ ఫీవర్‌లతోపాటు డెంగ్యూ, మలేరియా, టైఫాడ్ బారినపడుతున్న వారిసంఖ్య పెరిగిపోయింది. రోగుల తాకిడితో ప్రభుత్వగ్రామీణ వైద్యుల ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. విషజ్వరాలు విపరీతం కావడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలుసరిపోవడంలేదు. వాటిని పెంచాల్సినఅవసరంఉంది. కాలానుగుణంగా వచ్చేవ్యాధులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వాటిని తట్టుకోవడానికి ప్రజారోగ్యాన్ని పటిష్టంచేయాలి. ప్రతి వానాకాలంలో దోమల నివారణకు చేపట్టవలసిన కార్యక్రమాల అమల్లో శ్రద్ధలేకపోవడం, నీరునిల్వ ఉన్న ప్రాంతంలో నాఫ్తాలిన్ గోలీలు వేయడం, కిరోసిన్ పిచికారి చేయడం, ఇండ్లల్లో దోమల మందు పిచికారిచేయడం, మారుమూల గిరిజన ప్రాంతాలలో దోమతెరలు పంపిణీ చేయడం లాంటివి సక్రమంగా నిర్వహించడం లేదు. దోమకాటు ద్వారా సంభవించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులు భారత్‌లోనేఅధికం. ప్రపంచఆరోగ్య సంస్థ విశ్లేషకుల ప్రకారం ప్రపంచంలోని మొత్తం డెంగ్యూకేసుల్లో 34 శాతం, మలేరియా కేసుల్లో11శాతం ఇండియాలోనే నమోదవుతున్నాయి. కలుషితమైన నీటిని తాగడంవల్ల భారత్‌లో లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపింది. ప్రభుత్వ ఆస్పత్రులు అధునాతన సౌకర్యాలతో, అన్నిరకాల లాబరేటరీల, డయాగ్నస్టిక్ సెంటర్ల వసతులు కల్పించాలి. వైద్యసిబ్బందిని, డాక్టర్లను, నర్సులను తగినంతగా నియమించాలి. కానీ ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రులలో సగానికిపైగా పోస్టులు ఖాళీగాఉండటం వల్ల వైద్యసౌకర్యాలు సామాన్యులకు ఆశించినంతగా ఆశాజనకంగా అందడం లేదు. తక్షణమే సరిపడా నిధులు కేటాయించి ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయాలి. దేశంలో 70శాతం మంది ప్రైవేట్ ఆస్పత్రులపై ఆధారపడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు చికిత్స పేరిట ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నాయి. దీంతో అప్పులపాలవుతున్నారు. వైద్య ఖర్చులవల్ల ప్రతి ఏడాది ఆరుకోట్లమంది ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. దేశంలో ప్రజలఆరోగ్యం మీద వ్యాపారం విపరీతంగా మారిపోతుంది. 2022సంవత్సరానికి 372 మిలియన్ అమెరికన్ డాలర్లు అనగా 29లక్షలకోట్ల రూపాయల వ్యాపారం జరగనుందని అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి. దీనిని బట్టి వైద్యం ఎంత ఖరీదుఅయిందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ప్రజారోగ్యవ్యవస్థ పటిష్టంగాలేదు. విద్యవైద్యం ప్రైవేట్‌రంగం చేతిలోకి పోయాక సాధారణ ప్రజలకు అవిఅందని ద్రాక్షగానే మిగిలిపోయింది. మొత్తం 184 దేశాల్లో ప్రజారోగ్య సంరక్షణ విషయంలో భారత్ 147వస్థానంలో ఉంది. ఉచిత వైద్యం, విద్య అందించినప్పుడు మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుంది. ●

నేరస్తుల సాలెగూటిలో చిక్కిన ప్రజాస్వామ్యం!

పూసాల సత్యనారాయణ

'రాజ్యం వీర భోజ్యం' గా ఎంచి నేరచరిత గల సంపన్నులు బరిలోకిదిగి నోట్లగాలం విసిరి ఓట్లను బుట్టలో వేసుకొని అధికారంలోకి వస్తున్నారు. రాజకీయాలు ధనవంతుల సొత్తుగా మారింది. నిజాయితీపరులు, సామాన్యకార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికి ప్రశ్నార్థకంగా మారక తప్పదు అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నీతినిజాయితీ, క్రమశిక్షణకు తిలోదకాలిచ్చి, అధికారం దబ్బే ప్రధానంగా భావించి ప్రజాస్వామ్య లక్షణాలను ఖూనీ చేస్తున్నారు. అక్రమాలకు చెక్ పెట్టుటకు ఆవిర్భవించిన 'ఆమ్ ఆద్మీ పార్టీ' కూడా ఆరోపణల సుడిగుండంలో చిక్కుకోవడం గమనించదగిన విషయం. ఆప్ పార్టీకి చెందిన పంజాబ్ ముఖ్యమంత్రి విమానంలో వ్యవహరించిన తీరు అందరిని ముక్కునవేలేసుకునేలా చేసింది. పూర్తి మత్తులో నడవలేని స్థితిలో ఉన్నఆయనను సిబ్బంది అతికష్టంతో విమానం నుంచి దించివేశారు. 'కను రెప్పలు కాటేస్తే కాపెవ్వరు కంటికి'. దీనితోనైన ఇతర నేతలు జాగ్రత్తగా వ్యవహరించి పదవినీ, పరువును, ప్రజాస్వామ్య ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నది అన్న విషయం మరచిపోరాదు. ఎంతోమంది రాజకీయ నేతల ప్రవర్తన, వారు మాట్లాడుతున్న భాషతీరు, సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓట్లు వేసిన ప్రజాప్రతినిధుల జాబితాలో 43శాతం మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ డెమోక్రటిక్‌రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ వెల్లడించాయి. అందులో 28శాతంమందికి పైగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు తేటతెల్లమైంది. దేశవ్యాప్తంగా నాలుగువేల ఎనిమిది వందల తొమ్మిదిమంది ఎంపీలు ఎమ్మెల్యేలలో నాలుగువేల ఏడువందల తొంభై మంది అఫిడవిట్ పరిశీలించి ఈవివరాలు వెల్లడించినట్లు పేర్కొంది. ఈ చెడుసంస్కృతి ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాజ్యాంగం తెలియని వారు లౌకిక ప్రజాస్వామ్యం అంటే ఎరుగని వారు పార్లమెంట్‌లోకి అసెంబ్లీలోకి అడుగుపెట్టి ప్రవర్తించే తీరుతెన్నులుచూస్తే ప్రజాప్రతినిధులా దోచుకునేందుకు ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందిననాయకులా? అన్న ప్రశ్న ఉద్భవించక తప్పదు. ప్రజలు ఓటేసి గెలిపించింది అవినీతిని అన్యాయాన్ని అధర్మాన్ని పెంచి పోషించేందుకు కాదు కదా! రాజకీయ పార్టీలు విరాళాల పేరుతో నల్లధన స్వాముల నుంచి నిధులు పోగు చేసుకుంట